తిరుపతి - చిత్తూరు

వార్త

# రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన కేంద్రమంత్రి




రేణిగుంట డిసెంబర్ 30ప్రభాతవార్త : రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ చైతన్య పురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని కేంద్ర వ్యవసాయ రైతుసంక్షేమ గ్రామీణఅభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సోమవారంసందర్శించారు. ముందుగా ఆయన కృషి విజ్ఞాన కేంద్రంలోని ఆచార్య ఎన్.జి.రంగా విగ్రహానికి పూలమాలలు వేసి పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుచేసిన వ్యవసాయ ప్రదర్శనలను సందర్శించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి రైతులతో ముఖాముఖి చర్చించారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ప్రదర్శన కేంద్రాల నిమిత్తం ఇన్పుట్స్ వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. చివరగా రాస్ కృషి విజ్ఞాన కేంద్రం రైతుల కోసం ప్రచురించిన పలు పుస్తకాలను మంత్రి విడుదల చేశారు. రాస్ సంస్థ రైతులకు చేస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్అగ్రికల్చర్ టెక్నాలజీ అప్లికేషన్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ షేక్ ఎన్ మీరా, రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం, రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్తహెడ్ డాక్టర్ శ్రీనివాసులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# రాస్ కేవీకే సేవలు అభినందనీయం



రైతులకు పరికరాలు అందజేస్తున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

**రేణిగుంట, న్యూస్‌టుడే:** జిల్లాలోని రైతుల వ్యవసాయ సాగు ఖర్చులు తగ్గించి రైతుల ఆదాయం రెట్టింపు చేయడంలో రాస్ కేవీకే సేవలు అభినందనీయమని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. సోమవారం స్థానిక రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. జిల్లాలో వైవిధ్యమైన పంటలు పండిస్తూ మంచి ఆదాయం పొందడం అభినందనీయమన్నారు. రైతులకు విత్తనాలు, యంత్రాలను పంపిణీ చేశారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, అటారి డైరెక్టర్ డాక్టర్ షేక్ మీరా, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, రాస్ కేవీకే ఛైర్మన్ వెంకటరత్నం, ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

Date : 31/12/2024 EditionName : ANDHRA PRADESH( TIRUPATI )
PageNo : 05

సాక్షి

# సాగు ఖర్చు తగ్గాలి



కేవీకే ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయుర్వేద మొక్కల స్టాళ్లను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి

**రేణిగుంట:** మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ప్రతి రైతూ వ్యవసాయ శాస్త్రవేత్తగా ఎదగాలని, అలాగే ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని, వ్యవసాయసాగు ఖర్చులను తగ్గించుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. మండలంలోని కరకంబాడి పంచాయతీ వనస్థలిలో ఉన్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సోమవారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. తొలుత ఆయన ఎన్జీ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కేవీకే రైతుల కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను గురించి తెలుసుకున్నారు. అటారీ డైరెక్టర్ డా.షేక్‌మీరా, రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, కేవీకే ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసులు పాల్గొన్నారు.

31/12/2024 | Tirupati(Tirupati District ) |
Page : 7
Source : https://epaper.sakshi.com/

# Union Minister lauds RASS-KVK services to farmers

VANI MALLELA
TIRUPATI



Union Minister for Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan visiting the stalls set up at RASS Krishi Vignan Kendra in Tirupati on Tuesday

UNION Minister for Rural Development, Agriculture and Farmers Wel-fare Shivraj Singh Chouhan lauded various programmes being conducted by RASS-KVK for farmers' welfare, after visiting RASS-Krishi Vigyan Kendra (RASS-KVK) at Karakambadi on Tuesday.

Chouhan said RAS-KVK is playing a major role in reducing the cost of farming and doubling income of farmers in Tirupati and Chittoor districts by implementing latest technology in agriculture. He said the government is bringing these new innovative agricultural technolo-gies closer to farmers and supporting their development through KVKs across the country. He appealed to KVKs, authorities and media to strive to inform the farming communities about Central govern-ment schemes like PM Kisan, Kisan Credit Card, Soil Health Card, Drone Technologies.

Later, the Union Minister visited stalls set up by RASS-KVK and farmer entrepreneurs of KVK depicting sericulture, horticultural crops, Ka-daknath poultry birds, millets and millet products and organic prod-ucts, natural farming infusions.

District Collector Dr S Venkateswar expressed confidence that the ad-vancement of this technology would revolutionise farming sector in years to come, after witnessing the demonstrations Kisan drones.

City MLA Arani Srinivasulu said RASS programmes, especially their KVK activities, are very useful to farmers.

ఆంధ్రప్రభ
Estd. 1938
Journalism first!

# రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సేవలు అభినందనీయం

**తిరుపతి ప్రతినిధి (ఆంధ్రప్రభ):** కేంద్ర వ్యవసాయ, రైతు మంత్రిత్వ శాఖ, గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కరకంబాడీలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్, ఐసీఏఆర్ అటారీ డైరెక్టర్ షేక్ మీరా, రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, శాస్త్రవేత్తలు శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని రైతుల వ్యవసాయ సాగు ఖర్చును తగ్గించి, రైతుల ఆదాయం రెట్టింపు చేయటంలో రాస్ కేవీకే ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్లను సందర్శించారు.



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ.. కృషి విజ్ఞాన కేంద్రం 30 ఏళ్లుగా రైతుల ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోందన్నారు. ఐసీఏఆర్ అటారీ డైరెక్టర్ షేక్ మీరా మాట్లాడుతూ కొత్త పంటలు, యాజమాన్య పద్ధతులు, విలువ ఆధారిత ఉత్పత్తులు, రైతు స్థాయి ఉత్పత్తిని ప్రాసెసింగ్ సంస్థలతో అనుసంధానమై నూతన నైపుణ్యాలను పెంపొందిస్తోందన్నారు. కలెక్టరు వెంకటేశ్వర్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం అభినందనీయమన్నారు. అనంతరం రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు.

సాక్షి

# పెనుమూరు రైతులకు ప్రశంసలు



పెనుమూరు రైతులను అభినందిస్తున్న కేంద్ర మంత్రి

పెనుమూరు(కార్వేటినగరం): కేంద్ర వ్యవసాయ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింహచౌహాన్ పెనుమూరు రైతులను ప్రశంసించారు. మంగళవారం తిరుపతిలోని రాస్ విజ్ఞాన కేంద్రంలో రైతుల సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పెనుమూరు మండలానికి చెందిన జామ సాగు చేసే రైతు పసపల హరికృష్ణారెడ్డి, పూలసాగు రైతు వీర భద్రను కేంద్రమంత్రి అభినందించారు. జామ సాగు దిగుబడి, రాబడిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పూల తోట సాగు చేసిన రైతు మాట్లాడుతూ తాను ఏటా రూ.4 లక్షల నుంచి రూ.5లక్షల వరకు ఆదాయం పొందుతానని వివరించాడు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ రైతులు పండ్లు, పూలను అద్భుతంగా పండించారని కొనియాడారు. ఈ క్రమంలో భాగంగా జామ రైతు హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలని, జిల్లాలోని మామిడి, జామ, టమాటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని మంత్రికి విన్నవించారు. కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, రాస్ కేవీకే డైరెక్టర్ శ్రీనివాసులునాయుడు, శాస్త్రవేత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

1/01/2025 | Chittoor(Chittoor District) | Page : 1
Source : https://epaper.sakshi.com/